ఘనంగా రాజ్యాంగ దినోత్సవం


తిరుమలగిరిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సామేల్


చివ్వెంల : బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు


తుంగతుర్తి : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పిడమర్తి రవి, తదితరులు


పెన్‌పహాడ్ : అనాజిపురం ఆదర్శ పాఠశాలలో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు


పెన్‌పహాడ్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంఈఓ, నాయకులు

తిరుమలగిరి : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం తిరుమలగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మందుల సామేల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందరికీ అందాలన్నదే రాజ్యాంగ లక్ష్యం అన్నారు. అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ స్ఫూర్తితోనే ఫలాలు అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, జమ్మిలాల్, బత్తుల శ్రీను, అశోక్‌రెడ్డి, రాపాక సోమేష్, కందుకూరి లక్ష్మయ్య, అంబేద్కర్ పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ..

తిరుమలగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సామేల్ మంగళవారం 21 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని మంచతండాలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పోలేపాక చైతన్య, మాజీ సర్పంచ్ యాకునాయక్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

రాష్ట్రంలో జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మాదిగ జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసిన తరువాతే ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నకిరేకంటి రవి, ఉపాధ్యాయులు ఆనందభాస్కర్, ఎమ్మార్పీఎస్ నాయకులు కత్తి రవీందర్, గుడిపూరి ఉపేందర్, ఒగ్గు రవి, ఒగ్గు గోపి, గద్దల వెంకటేశ్వర్లు, ప్రవీణ్, నాగరాజు, మామిడి మైసయ్య, విగ్రహ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అనాజిపురం ఆదర్శ పాఠశాలలో..

మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కోడి లింగయ్య మాట్లాడారు. విద్యార్థులు రాజ్యాంగం ప్రాముఖ్యతను తెలుసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులతో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఉపాధ్యాయులు జి. వీరారెడ్డి, సంపత్‌కుమార్, సూర్యగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని తహసీల్దార్ కార్యాలయంతోపాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులను సన్మానించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీఓ టి.గోపి, మండల వైద్యాధికారి డాక్టర్ నగేష్, సూపర్‌వైజర్ లలిత, పంచాయతీ కార్యదర్శులు నవీన్‌రెడ్డి, నెహ్రూనాయక్, సీనియర్ అసిస్టెంట్ జలెంధర్‌రావు, గిర్దావర్ పాటి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

చివ్వెంల : సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్‌రెడ్డి, వసంత సత్యనారాయణ పిళ్లే యాదవ్, టేకుపల్లి శ్రీనివాస్‌రావు, బాణాల విజయ్‌కుమార్, మారపాక వెంకన్న, సోమేశ్వర్, జిలకర చంద్రమౌళి, బొల్లెద్దు వెంకటరత్నం, సుంకరబోయిన రాజు, వీరప్రసాద్ యాదవ్, పంతంగి క్రిష్ణ, బాలక్రిష్ణ, మంగులాల్ తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తి : మంచతండాలో ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది


అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది


అర్వపల్లిలో గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానిస్తున్న అధికారులు

క్లుప్తంగా

అంబేద్కర్ ఆశయాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలి

అర్వపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను క్షేత్ర స్థాయికి తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు బందెల అర్వపల్లి కోరారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా అర్వపల్లిలో మంగళవారం సమావేశం నిర్వహించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కూడా ఇలానే సాధ్యమైందని తెలిపారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశిక సామూహిక పఠనం జరిపారు. ఈ కార్యక్రమంలో పూలే-అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపకుడు ఈదురు వీరపాపయ్య, ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంకుడుపాల రవీందర్, దాసరి భిక్షం, జిల్లా అధ్యక్షుడు బోయిళ్ల తిరుమల్, డి.గోవర్ధన్, మాగి శ్రీరాములు, పి.గిరి, ముత్తయ్య, ఓర్సు శంకరయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

ఆత్మకూర్(ఎస్) : తుమ్మలపెన్‌పహాడ్‌లో మంగళవారం విద్యుదాఘాతంతో గేదె మృతి చెందింది. తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన కలంచెర్ల ఎల్లయ్య మంగళవారం ఉదయం గేదెను మేతకు వదిలాడు. అయితే గేదె గ్రామ సమీపంలోని పొలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైరుకు తగిలి విద్యుదాఘాతంతో మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.60వేలు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

చెవిటి వెంకన్నకు సన్మానం


వెంకన్నను సన్మానిస్తున్న నాయకులు

మద్దిరాల : చందుపట్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ కొమ్ము వెంకన్నను తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలువురు కాంగ్రెస్ నాయకులు మంగళవారం డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలుమల్ల యాదవ్, రేట్నేని శ్రీనివాస్, తీకుల సుధాకర్‌రెడ్డి, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏలేటి నారాయణరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

తూకాల్లో తేడాపై విచారణ

అర్వపల్లి : మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకాల్లో తేడాలు వస్తున్నాయని రైతులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో మంగళవారం ఐకేపీ ఏపీఎం వలిశెట్టి మల్లేష్, ఏఈఓ నేరెళ్ల సత్యం కేంద్రాన్ని సందర్శించి విచారణ చేశారు. అలాగే సూర్యాపేట నుంచి తూనికల, కొలతల శాఖ అధికారులు కూడా వచ్చి కాంటాలు, బాట్లను పరిశీలించారు. కాంటాల్లో మోసానికి పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీసీ నగేష్, రైతులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

వార్డుల వారీగా ఓటర్ల సర్దుబాటుపై సమావేశం

అర్వపల్లి : గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాపై మండలంలోని రాజకీయ పార్టీల అధ్యక్షులతో మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి టి.గోపి సమావేశం నిర్వహించారు. గతంలో 24,018 మంది ఓటర్లు ఉండగా కొత్తగా ఓటర్లుగా నమోదైన 324 మందికి సంబంధించి వార్డుల వారీగా సర్దుబాటుపై సమీక్షించారు. మండలంలో మొత్తం 24,342 మంది ఓటర్లు ఉన్నారని ఎంపీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మోరపాక సత్యం, పగిళ్ల శంకర్, లక్ష్మణ్, సీనియర్ అసిస్టెంట్ సీహెచ్.నర్సింహరాజు పాల్గొన్నారు.

ధాన్యం కాంటాల్లో నిర్లక్ష్యం వహించొద్దు

ఆత్మకూర్(ఎస్) : కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన ధాన్యానికి వెంటనే కాంటాలు వేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆర్డీఓ వేణు మాధవరావు అన్నారు. మంగళవారం కందగట్ల, రామన్నగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని, ట్రక్ షీట్ల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. కందగట్ల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్ర ప్రసాద్, ఎంపీడీఓ హసీం, ఏఓ దివ్య, ఎంఈఓ ధారాసింగ్, ఏపీఎం మంజుల పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ

ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ బైక్ ర్యాలీ

భానుపురి : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అన్ని పంటలకు మద్దతు ధర అమలు చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ దేశవ్యాప్తంగా ఎస్‌కేఎం జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనిట్స్ పిలుపులో భాగంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి కాంట్రాక్టు విధానాన్ని నిషేధించాలని, కనీస వేతనం నెలకు రూ.26000, పెన్షన్ రూ.10,000 అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకట్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శీను, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి ఎస్‌కే నజీర్, దొడ్డ వెంకటయ్య, రెబల్ శ్రీను, బొడ్డు శంకర్, దూళిపాటి ధనుంజయ, కోట మధుసూదన్‌రెడ్డి, పోరడ్ల దశరథ, కునుకుంట్ల సైదులు, పోలెబోయిన కిరణ్, బుర్ర వెంకటేశ్వర్లు, దంతల రాంబాబు, గుగులోత్ రాజారాం, కమ్మపాటి రాము, యాకలక్ష్మి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని పాత సూర్యాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009 -10 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరారెడ్డి, నర్సిరెడ్డి, విద్యార్థులు పల్స ఉప్పలయ్య, సోమ ఎల్లారెడ్డి, గాదె మమత, తన్నీరు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన ప్రజాపాలన విజయోత్సవాలు


ఆత్మకూర్(ఎస్) : ఏపూరులో పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న అధికారులు


పెన్‌పహాడ్ : పశువుల కొట్టం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మండల ప్రత్యేక అధికారి

ఆత్మకూర్(ఎస్) : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అధికారులు ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం మొదటి రోజు అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాలలో ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. దాచారం, ఏపూరు గ్రామాలలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీడీఓ హసీం పాల్గొన్నారు.

పశువుల కొట్టం నిర్మాణానికి శంకుస్థాపన

పెన్‌పహాడ్ : ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు, ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమాల్లో భాగంగా సింగారెడ్డిపాలెంలో మంగళవారం పశువుల కొట్టం నిర్మాణానికి మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ శంకుస్థాపన చేశారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ నిర్వహించి గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాలు, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, గ్రామ ప్రత్యేక అధికారి అనంతుల వెంకన్న, ఎంపీఓ సంజీవయ్య, ఏపీఓ రవి, ఏపీఎం అజయ్‌నాయక్, టీఏ ఏకస్వామి, పంచాయతీ కార్యదర్శి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

నామినల్ రోల్స్ పరిశీలన

ఆత్మకూర్ (ఎస్) : పదవ తరగతి పరీక్షలలో ముఖ్యమైన నామినల్ రోల్స్‌ను అధికారులు మంగళవారం ఎమ్మార్సీ భవనంలో పరిశీలించారు. మండలంలోని 12 ఉన్నత పాఠశాలలు, కస్తూరిబా పాఠశాల, మోడల్ స్కూల్‌తోపాటు ప్రైవేట్ స్కూల్‌కు సంబంధించిన విద్యార్థుల పేర్లు, ఇంటి పేర్లు తదితర విషయాలను రికార్డు ప్రకారం సరిచూశారు. కార్యక్రమంలో ఎంఈఓ ధారాసింగ్, ఉపాధ్యాయులు మల్లారెడ్డి, దుర్గా ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాపాలనపై కళాజాతా

మునగాల : ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం మునగాల మండల కేంద్రంతోపాటు కలకోవ, నేలమర్రి గ్రామాల్లో కళాకారులు కళాజాతా ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాటలు, నృత్యాల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి.శిరీష, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఏపీఓ శైలజ, కార్యదర్శులు సంతోష్‌కుమార్, చంద్రశేఖర్, సాంస్కృతిక సారథి టీమ్ లీడర్ ఈర్ల సాయి, సభ్యులు ఉదయ్, నాగరాజు, శ్రీకాంత్, శంకర్, ఉపేందర్, వేణు పాల్గొన్నారు.

రూ.5లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్

తుంగతుర్తి : తుంగతుర్తి గ్రామానికి చెందిన సుంచు నరసింహ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన డ్రైవర్ ప్రమాద బీమా పథకం నుంచి మంజూరైన రూ.5లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మంగళవారం అర్వపల్లిలో మృతుడి భార్య సుంచు కావేరికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్ల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ 2015లో రూ.5 లక్షల ప్రమాద బీమా పథకం తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్, గొడిచర్ల సత్యనారాయణ, గద్దం సోమేశ్, మల్లేపాక రాములు, బత్తుల సాయిలు, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

సూర్యాపేటటౌన్ : కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో గత ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ధోరణి అవలంభిస్తుందని తెలంగాణ స్టూడెంట్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బారి అశోక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందకపోవడం వల్ల ప్రైవేటు కాలేజీ యాజమన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో, సంక్షేమ హాస్టళ్లలో ప్రభుత్వం సరైన దృష్టి పెట్టకపోవడంతో ఫుడ్ పాయిజన్ వంటి కారణాల వల్ల విద్యార్థులు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నూకల మధు, పవన్, మహేష్, కిరణ్, నరేష్, అరవింద్, విక్రమ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వన నర్సరీ పనులు ప్రారంభం

అర్వపల్లి : తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలో మంగళవారం వననర్సరీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ నాగమణి, పంచాయతీ కార్యదర్శి ఎ.రవీందర్‌రెడ్డి మాట్లాడారు. ప్రస్తుతం మట్టి జల్లెడ పట్టి సంచులలో నింపే పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మేడి ఏడుకొండలు, మేట్లు, కూలీలు తదితరులు, పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

● కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

మద్దిరాల : ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు గడించవచ్చని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. మంగళవారం మద్దిరాల మండల కేంద్రంలోని సాదు మధులత అనే రైతు వ్యవసాయ భూమిలో కలెక్టర్ ఆయిల్‌పామ్ మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగుతో రైతులు వరికంటే 5 రెట్లు లాభాలు పొందవచ్చన్నారు. ఒక ఎకరంలో దాదాపు 57 ఆయిల్ పామ్ మొక్కలు నాటవచ్చనని తెలిపారు. రైతు ఒక మొక్కకు 20 శాతం డబ్బులు చెల్లిస్తే మిగిలిన 80 శాతం ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఆయిల్ మొక్కలకు గుంతలు తీయించి, వాటిని నాటించడమే కాకుండా ప్రతి మొక్కకు రూ.12 చొప్పున నిర్వహణ ఖర్చుల కింద మూడు సంవత్సరాల వరకు ఇస్తారని తెలిపారు. ప్రతి సంవత్సరం అంతర పంటలకు, ఇతర ఖర్చులకు మొత్తం ప్రభుత్వం హార్టికల్చర్ తరఫున ఎకరానికి రూ.4200 చొప్పున నాలుగు సంవత్సరాలు చెల్లిస్తుందన్నారు. మొక్కలు ఎదిగాక సంవత్సరానికి ఒక ఎకరానికి రూ.లక్షపైనే ఆదాయం వస్తుందన్నారు. కోతుల బెడద కూడా ఉండదన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని, ఉదయం సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్ అందించాలని ఆదేశించారు. అనంతరం మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున కాంటాలను వేగవంతం చేయాలని సూచించారు. ఈసందర్భంగా పోలుమల్ల గ్రామంలోని మహిళా సంఘం సభ్యురాలు తమ నిధులను వీబీకే సొంతానికి వాడుకున్నట్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్.. వెంటనే ఆ డబ్బులను రికవరీ చేయాలని ఏపీఎం మైసయ్యను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ అప్పారావు, మండల స్పెషల్ ఆఫీసర్ నాగయ్య, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఎస్ఓ తేజశ్రీ పాల్గొన్నారు.


ఆయిల్‌పామ్ మొక్క నాటుతున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలి


సూర్యాపేటలో మాట్లాడుతున్న కోట గోపి

భానుపురి : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 29, 30, డిసెంబర్ 1 తేదీలలో జరిగే సీపీఎం జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోట గోపి పిలుపునిచ్చారు. మంగళవారం ఎంవీఎన్ భవనంలో ఉయ్యాల నగేష్ అధ్యక్షతన జరిగిన సీపీఎం టూటౌన్ కమిటీ సమావేశానికి హాజరై మాట్లాడారు. జిల్లా మహాసభల సందర్భంగా నవంబర్ 29న గాంధీ పార్కులో భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం కార్యదర్శి పిండిగ నాగమణి, భోల్ల వెంకటరెడ్డి, మండల్‌రెడ్డి వెంకటరెడ్డి, కోటా సృజన, శ్రీనివాస్, భద్రమ్మ, కంచుగట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 29, 30, డిసెంబర్ 1న జరిగే సీపీఎం తృతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, ఒరుగంటి అంతయ్య, ముత్తయ్య, యాదగిరి, సోమయ్య, ప్రభాకర్, రాంగోపాల్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. మంగళవారం నాగులపాటి అన్నారంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి, ప్రచారం నిర్వహించారు. ఈ నెల 29, 30, డిసెంబర్ 1న సూర్యాపేటలో జరిగే జిల్లా మహాసభలకు వేలాదిగా ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, రణపంగ కృష్ణ, అయితబోయిన సత్యం, వెంకన్న, తారమ్మ, నర్సయ్య పాల్గొన్నారు.

2 నుంచి ప్రజానాట్యమండలి శిక్షణ తరగతులు


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

భానుపురి : జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో డిసెంబర్ 2, 3, 4 తేదీల్లో జరిగే ప్రజా నాట్యమండలి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో నిర్వహించిన పట్టణ కార్యవర్గ సమావేశానికి హాజరై మాట్లాడారు. కళ కాసుల కోసం కాదని, కళ ప్రజల కోసమని చాటి చెప్పి దేశంలో, రాష్ట్రంలో ఎన్నో ప్రజా ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచింది తెలంగాణ ప్రజానాట్యమండలి అని అన్నారు. దేశంలో మెజార్టీ ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని ధ్వంసం చేసేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మూడు నల్ల చట్టాలు తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బూర వెంకటేశ్వర్లు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

గుంటకండ్ల పిచ్చిరెడ్డి పోరాటాలు మరువలేనివి


గుంటకండ్ల పిచ్చిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

నాగారం : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, నాగారం గ్రామ మాజీ సర్పంచ్ గుంటకండ్ల పిచ్చిరెడ్డి చేసిన పోరాటాలు మరువలేనివని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. పిచ్చిరెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని నాగారంబంగ్లాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 40 సంవత్సరాలు సుదీర్ఘకాలం నాగారం గ్రామ సర్పంచ్‌గా, ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి పిచ్చిరెడ్డి అని కొనియాడారు. సూర్యాపేట తాలూకాకు కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు. డిసెంబర్ 30న నల్లగొండలో జరిగే పార్టీ శత జయంతి ఉత్సవాలకు మండలం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్, పార్టీ కార్యవర్గ సభ్యుడు ఎల్లంల యాదగిరి, పార్టీ కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు జంపాల మల్లయ్య, పాల్వాయి పున్నయ్య, ఎస్‌డీ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

‘ఆక్రమణలపై పట్టింపు కరువు’

మద్దిరాల : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పలువురు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు భూతం సాగర్ అన్నారు. మంగళవారం మద్దిరాల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలో అధికార పార్టీ అండతో రోడ్లను ఆక్రమించుకొని షాపులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిని ఖాళీ చేయించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వంగూరి రమేష్, వల్లపు అశోక్, తాడోజు విక్రమాచారి, శ్రీహరి పాల్గొన్నారు.

కార్తీకమాస పూజలు

అర్వపల్లి : కార్తీకమాసం సందర్భంగా పర్సాయపల్లి గ్రామ జంగాలబోడుపై ఉన్న భవాని సమేత జంగమేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్య అఖండ దీపారాధన జరిపారు. కార్తీక దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు మోత్కూరి రాజుశర్మ, భక్తులు పాల్గొన్నారు.


ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు